క్లుప్తంగా

శ్రావణ మాస పూజలు



లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని జిన్నాయిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహా స్వామి ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా పూజలు చేశారు. మొదటి శుక్రవారం శ్రీ లక్ష్మినరసింహా స్వామి వారికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శివశంకర్, ఆలయ పూజారులు అజయ్‌శర్మ, మురళీశర్మ తదితరులు పాల్గొన్నారు.

జల్‌పల్లి అభివృద్ధికి చర్యలు



పనులను పరిశీలిస్తున్న ఫర్హానా నాజ్

పహాడీషరీఫ్: అభివృద్ధి పనులతో జల్‌పల్లి మున్సిపాలిటీ రూపురేఖలు మారనున్నాయని వైస్ చైర్మన్ ఫర్హానా నాజ్ అన్నారు. 21వ వార్డులో కౌన్సిలర్ షేక్ ఫమిదాతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కృషి ఫలితంగా పెద్ద ఎత్తున నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పైప్‌లైన్లు వేస్తామన్నారు. పేద ప్రజల సౌకర్యార్థం వాదే ముస్తఫా బస్తీలో పీహెచ్‌సీ కూడా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ప్రతీ ఒక్కరు వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో సయ్యద్ యూసుఫ్ పటేల్, షేక్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌కు చెందిన చర్ల సునీత, మధుసూదన్‌రెడ్డి దంపతుల కుమార్తె సిరి హైదరాబాద్‌లో బీటెక్ ప్రథమ సంవత్సరం చదవుతోంది. ఇటీవలే సిరి తండ్రి మధుసూదన్‌రెడ్డి మృతిచెందాడు. దీంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. ఈ విషయం తెలుసుకున్న ఎంపీటీసీ అంబాజీ.. ఉప్పల ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ వెంకటేశ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే రూ.25,000 చెక్కును సిరికి శుక్రవారం అందజేశారు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాస మూర్తి, ఉప సర్పంచ్ అజీజ్, వెంకట్‌రెడ్డి, నర్సింహులు, అశోక్, రాజు పాల్గొన్నారు.

నందివనపర్తిలో..

యాచారం: నందివనపర్తి గ్రామానికి చెందిన పోలో జే కుమార్ ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడ్డారు. బీఎస్‌ఆర్ ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్‌రెడ్డి శుక్రవారం కుమార్ ఇంటికి వెళ్లి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామస్తులు శంకర్, మహేందర్, సుధాకార్, వెంకటరమణ, భిక్షపతి పాల్గొన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: మండల పరిధిలోని చంద్రధనకు చెందిన రాములు (58) శుక్రవారం మృతి చెందాడు. ఉప సర్పంచ్ సుధాకర్, స్థానిక నాయకుడు రాజెందర్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అందజేసిన రూ.3000 బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా చీపునుంతలకు చెందిన రమేష్, శాంతమ్మ లు మృతిచెందారు. సర్పంచ్ రఘుపతి .. ఉప్పల వెంకటేశ్ అందజేసిన రూ. 6000 బాధిత కుటుంబాలకు అందజేశారు. మెదక్‌పల్లిలో నరేష్ మృతిచెందగా ఉపసర్పంచ్ నరేష్.. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అందజేసిన రూ.3000 అందజేశారు.

తవ్వారు.. వదిలేశారు..!



దాసరి నారాయణరావు కాలనీలో రోడ్ల దుస్థితి

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధి జిల్లెలగూడ దాసరినారాయణరావు కాలనీలో ఆరు నెలల క్రితం జలమండలి మంచినీటి పైపులైన్ కోసం రోడ్డును తవ్వారు. పనులు పూర్తయ్యాక తిరిగి మరమ్మతులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ మట్టితో పూడ్చి చేతులు దులుపుకున్నారు. దీంతో రోడ్డు అధ్వాన్న స్థితికి చేరుకుంది. గతంలో ఇక్కడ సీసీరోడ్డు ఉండేదని, పైపులైన్ పనులనంతరం తిరిగి రోడ్డును వేస్తామని అధికారులు చెప్పినప్పటికీ నేటికీ పట్టించుకునే వారు కరువయ్యారు. దాసరి నారాయణరావు కాలనీ నుంచి మల్లన్నస్వామి దేవాలయం, మంత్రాల చెరువు వద్దకు చేరుకునేందుకు ఈ రహదారి గుండానే స్థానికులు ప్రయాణిస్తుంటారని, రహదారి మధ్యలో గుంత ఏర్పడడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సరిగ్గా లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని చెప్పారు.

ఈ విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా స్పందన లేదని బస్తీవాసులు తెలిపారు. ఇప్పటికైనా రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సత్వరమే పనులు చేపడతాం

ఇటీవల రోడ్డును పరిశీలించామని, సత్వరమే పనులు చేపడుతాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా వెంటనే మరమ్మతులు చేయిస్తామన్నారు. మూడు రోజుల్లో రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించాం.

– గోపీనాథ్–డీఈ, మీర్‌పేట కార్పొరేషన్

బీఆర్‌ఎస్‌తోనే అన్నివర్గాల అభివృద్ధి



మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి

కందుకూరు: సీఎం కేసీఆర్ పాలనను చూసి ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్‌లోకి చేరుతున్నారని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గుమ్మడవెల్లి, గుమ్మడవెల్లితండా, ముచ్చర్ల, ఊట్లపల్లి గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన పలువురు పెద్ద ఎత్తున క్యాంపు కార్యాలయంలో మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎంపీటీసీ ఉండేల పెంటయ్య, ఉండేల మహేందర్, ఎండీ అజీమ్, ఎండీ జానిమియా, దార నర్సింహ, బర్కం యాదయ్య, బొర్ర మల్లేశ్‌తో పాటు వంద మందికి పైగా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలని, పార్టీలో అందరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, సర్పంచ్ రాంచంద్రారెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు కృష్ణరాంభూపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవీలాల్‌నాయక్, మాజీ సర్పంచ్ మస్కు బాబు, జంగయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీను, పార్టీ మండల ఉపాధ్యక్షుడు మేఘనాథ్‌రెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళితులకు న్యాయం చేస్తా

మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



భూములను పరిశీలిస్తున్న తీగల కృష్ణారెడ్డి

బడంగ్‌పేట్: అనాధిగా సాగు చేసుకుంటూ వస్తున్న దళితులకు న్యాయం జరిగేలా చూస్తానని మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి దళిత కుటుంబాలకు హామీ ఇచ్చారు. బడంగ్‌పేటలోని దావుత్‌ఖాన్‌గూడా సర్వేనెంబర్–2లో 'మా భూమి మాకే కావాలని' 20 రోజులుగా పలు రూపాల్లో నిరసనలు చేపడుతున్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి దీక్ష శిబిరాన్ని సందర్శించారు. వారికి సంఘీబావం తెలిపారు. దళితులతో కలిసి ఖాళీగా ఉన్న మిగులు భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ దళితులు సాగుచేసుకుంటున్న భూములను వేరే వ్యక్తులకు కట్టబెట్టడం సరైంది కాదన్నారు. ఈ భూమిని తిరిగి తీసుకుంటే దళిత కుటుంబాలు ఏమైపోతాయన్నారు. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకుపోతానన్నారు. దళితులకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు.

నేడు కందుకూరులో 5కే రన్

కందుకూరు: ఓటుహక్కుపై అవగాహన కోసం కందుకూరు ఆర్డీఓ కార్యాలయ ఆధ్వర్యంలో కందుకూరులో శనివారం 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6గంటల నుంచి కార్యక్రమం ప్రారంభం కానుందని ప్రజలు పెద్ద సంఖ్యలో పాలుపంచుకోవాలని అధికారులు కోరారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

కందుకూరు: మండలంలోని 33 కేవీ రాచులూరు, 33 కేవీ ముచ్చర్ల ఫీడర్ల పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించే పనుల నిమిత్తం శనివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాచులూరు, లేమూరు, గూడూరు, ముచ్చర్ల సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

సరూర్‌నగర్ డివిజన్ పరిధిలో..

హుడాకాంప్లెక్స్: చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని సరూర్‌నగర్ డివిజనల్ ఇంజినీర్ కే.రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ ప్రజయ్ నివాస్ ఫీడర్ పరిధిలోని కాలనీల్లో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు. 11కేవీ బ్యాంక్ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు. 11కేవీ శ్రీనివాసకాలనీ, విశాలాంధ్ర ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు. 11కేవీ మమతానగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు. 11కేవీ వాంబేకాలనీ, విజయానగర్ ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4గంటల వరకు. 11కేవీ కొత్తపేట ఫీడర్ పరిధిలోని ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

పునర్నిర్మాణ పనులకు భూమిపూజ



బంగారు మైసమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న గ్రామస్తులు

బడంగ్‌పేట్: మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ వార్డులో బంగారు మైసమ్మ దేవాలయ పునఃనిర్మాణ పనులకు పీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సంబంధించిన ప్లాన్ సహాయంతో పొరపాట్లు జరగకుండా గ్రామస్తులు అందరూ సహకారం అందజేయాలన్నారు. కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర జైహింద్, వంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లె నిరంజన్‌రెడ్డి, కోఆప్షన్ రఘునందన్‌చారి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, బి.జంగయ్య, తిమ్మని గిరీష్, ఎర్ర మైసయ్య, ముత్యాలు, ఎర్ర శంకరయ్య, నీరుడు శ్రీరాములు, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రణాళికతో కాలనీల అభివృద్ధి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి సబితారెడ్డి

మంత్రి సబితారెడ్డి

మీర్‌పేట: మున్సిపల్ కార్పొరేషన్‌లోని కాలనీల్లో ప్రత్యేక ప్రణాళిక ద్వారా అభివృద్ధి పనులు చేపడుతున్నామని మంత్రి సబితారెడ్డి తెలిపారు. మీర్‌పేట కార్పొరేషన్ 22వ డివిజన్‌లో రూ.66 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులకు శుక్రవారం మంత్రి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మేయర్ దుర్గాదీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఫ్లోర్‌లీడర్ భూపాల్‌రెడ్డి, కార్పొరేటర్ విజయలక్ష్మీ రవీందర్‌రెడ్డి, మీర్‌పేట బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కామేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకారం తప్పనిసరి



మాట్లాడుతున్న మేయర్ దుర్గ

మీర్‌పేట: కార్పొరేషన్ అభివృద్ధికి కార్పొరేటర్ల సహకారం తప్పనిసరిగా ఉండాలని మేయర్ దుర్గాదీప్‌లాల్ చౌహాన్ అన్నారు. శుక్రవారం మీర్‌పేట కార్పొరేషన్ కార్యాలయ సమావేశ మందిరంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ దుర్గ మాట్లాడుతూ డివిజన్లలో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. పెండింగ్ పనులను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా మీర్‌పేటను స్వచ్ఛ కార్పొరేషన్‌గా తీర్చిదిద్ది జాతీయ స్థాయిలో అవార్డులు సాధించే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై శానిటేషన్ సూపర్‌వైజర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం బ్లూక్రాస్ సంస్థ ఆధ్వర్యంలో వీధికుక్కలకు సంబంధించి ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్‌ను మేయర్ ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమిషనర్ సిహెచ్ వాణి, ఫ్లోర్‌లీడర్లు అర్కల భూపాల్‌రెడ్డి, కీసర గోవర్ధన్ రెడ్డి, ఎస్ఈ ఆంజనేయ ప్రసాద్, డీఈ గోపినాథ్, మేనేజర్ వెంకట్‌రెడ్డి, ఆర్ఓ అంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవలను సద్వినియోగం చేసుకోండి

సర్వ్ దివ్యాంగుల సేవా సంస్థ డైరెక్టర్ అనిల్‌కుమార్



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

కడ్తాల్: గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు, దివ్యాంగులకు.. సర్వ్ దివ్యాంగుల సేవా సంస్థ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ డైరెక్టర్ డి.అనిల్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని మక్తమాధారంలో సర్వ్ దివ్యాంగుల సేవా సంస్థ (సీబీఆర్ ప్రాజెక్ట్) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కామినేని ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని సర్పంచ్ సులోచన సాయిలుతో కలిసి సంస్థ డైరెక్టర్ అనిల్ కుమార్ ప్రారంభించారు. 120 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, సంస్థ అధ్యక్షురాలు మీనాక్షి, సభ్యులు సార, శ్రీనివాస్, ప్రమీళ, సురేశ్, క్యాంపు ఇన్‌చార్జి శ్రీధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో అష్టలక్ష్మి అమ్మవారు

దిల్‌సుఖ్‌నగర్: శ్రావణ మాసం తొలి శుక్రవారాన్ని మలక్‌పేటజోన్ పరిధిలో ఘనంగా జరుపుకున్నారు. ఆర్‌కేపురం శ్రీఅష్టలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఉదయం నుంచే అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని సంతోషిమాత ఆలయం, శ్రీదుర్గాదేవి ఆలయం, మలక్‌పేటలోని శ్రీఅండాళ్ నిలయం, మాదన్నపేటలోని దుర్గాదేవి ఆలయం, సైదాబాద్‌లోని శ్రీజయదుర్గా, శ్రీవిజయదుర్గాదేవి అమ్మవారి ఆలయం, ఐఎస్‌సదన్ తదితర ప్రాంతాలలోని అమ్మవారి ఆలయాలు, ఇళ్లలోను శ్రావణ మాస ప్రత్యేక పూజలు జరుపుకున్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలి



కార్మికులకు మద్దతు తెలుపుతున్న మల్‌రెడ్డి రాంరెడ్డి



మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ జీహెచ్‌ఎంసీ ఫ్లోర్ లీడర్ రాజశేఖర్‌రెడ్డి

- పర్మినెంట్ చేయాలని పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన
- మద్దతు తెలిపిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

ఎల్‌బీనగర్: ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీ మేరకు తమను పర్మినెంట్ చేయాలని జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం ఉదయం 5 గంటల నుంచి విధులు బహిష్కరించి ఎల్‌బీనగర్ మూడు సర్కిళ్ల కూడలిలో ఆందోళన బాట పట్టారు. కార్మికుల ఆందోళనకు బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ఎల్‌బీనగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి, జీహెచ్‌ఎంసీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, వంగ మధుసూదన్ రెడ్డి, ఆకుల శ్రీవాణి, రాగుల వెంకటేశ్వరరెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, రంగా నర్సింహగుప్తా మద్దతు పలికారు. కార్మికుల డిమాండ్లు నెరవేరే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను బీఆర్‌ఎస్ అమలు పర్చకుండా, కొత్త హామీలు ప్రకటిస్తూ ప్రజలను మభ్యపెట్టి వచ్చే ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలని చూస్తోందని ఆరోపించారు. ఉదయం 5 గంటకు విధులకు హాజరై నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండాపోయిందని ఆరోపించారు.

నిలిచిన పారిశుద్ధ్య పనులు..

కార్మికులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆందోళన వల్ల ఎల్బీనగర్ మూడు సర్కిళ్లలో పారిశుద్ధ్య పనులు నిలిచిపోయాయి. పలు ప్రాంతాల్లో చెత్తను ఎత్తలేదు. రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు శుభ్రం చేసేందుకు పారిశుద్ధ్య కార్మికులు ముందుకు రాలేదు.

బీఎస్పీ మద్దతు...

నాగోలు: జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని బహుజన సమాజ్ పార్టీ ఎల్‌బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు గువ్వల సాయి రామకృష్ణ ముదిరాజ్ డిమాండ్ చేశారు. నాగోలు డివిజన్ జైపురికాలనీలో జీహెచ్‌ఎంసీ కార్మికులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మద్దతు తెలిపారు. బీఎస్పీ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ వేముగంటి సంపత్, ఇన్‌చార్జి జక్క యాదగిరి. మహిళా కన్వీనర్ మాధవి, హస్తినాపురం అధ్యక్షుడు నర్సింగ్, అనిల్ యాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ జయంతి



కందుకూరులో సర్వాయి పాపన్నగౌడ్ నివాళులర్పిస్తున్న నాయకులు



మహేశ్వరం: జయంతి వేడుకల్లో గౌడసంఘం నేతలు

కందుకూరు: రాచరికపు వ్యవస్థను ఎదిరించి పోరాడిన ధీరుడు సర్వాయి పాపన్నగౌడ్ అని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఎంపీపీ మంద జ్యోతి కొనియాడారు. గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పిరాటి సిద్ధుగౌడ్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అనేగొని అంజయ్యగౌడ్, పల్సా మహేశ్‌గౌడ్, కొత్త నరసింహాగౌడ్, యాదయ్యగౌడ్, దేవేందర్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకుడు యుగంధర్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పించారు. పాపన్నగౌడ్ సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణనాయక్, వైస్ ఎంపీపీ శమంతప్రభాకర్ రెడ్డి, పీసీసీ నాయకులు ఏనుగు జంగారెడ్డి, మల్లేష్, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, యూత్ అధ్యక్షుడు నర్సింహాచారి, నాయకులు అఫ్జల్‌బేగ్, ఢిల్లీ శ్రీధర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు: పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మేయర్ పారిజాత, కాంగ్రెస్ నాయకులు

బడుగులకు వెలుగు చూపిన మహానుభావుడు

మహేశ్వరం: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ నిజాందొరలకు వ్యతిరేకంగా పోరాడి ఎందరో బడుగులకు వెలుగు చూపిన మహానుభావుడని మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నిమ్మగూడెం సుధీర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాపన్న విగ్రహానికి నివాళులర్పించారు. పాపన్నగౌడ్ విగ్రహాన్ని ట్యాంకుబండ్‌పైన ప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు. మహేశ్వరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మండల గౌడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌గౌడ్, మండల గౌడ సంక్షేమ సంఘం నాయకులు యాదగిరి గౌడ్, హైతాబాద్ నర్సింహగౌడ్, నర్సింహగౌడ్, ఆంజనేయులు గౌడ్, యాదయ్య గౌడ్, సుదర్శన్ గౌడ్, హరికిషన్‌గౌడ్, పాండు గౌడ్, సురేష్ గౌడ్, రాజేందర్ గౌడ్, యాదయ్యగౌడ్ పాల్గొన్నారు.